తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 | సంచిక: 87 | పేజీలు: 4 | ఎడిటర్ : బక్క రవీందర్ | ప్రచురణ: హైదరాబాద్ | శనివారం 2 -11-2024 | వెల: 5/రూ -



## సికింద్రాబాద్-పుణే మధ్య వందే భారత్ రైలు


మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ప్రారంభమయ్యే అవకాశం

స్లీపర్ సర్వీసును ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆ కేటగిరీ అయితే.. కొంత జాప్యం జరిగే చాన్స్

హైదరాబాద్: సికింద్రాబాద్%-%పుణే మధ్య త్వరలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

2లో



## దేశంలో అస్థిరతకు యత్నాలు!

బాహ్య, అంతర్గత శక్తుల ఎత్తులు.. సరిహద్దులపై రాజీ ప్రసక్తే లేదు

అంగుళం భూమి కూడా వదులుకోం: ప్రధాని

సర్ క్రీక్ వద్ద జవాన్లతో దీపావళి వేడుకలు

భుజ్, నవంబరు 1: భారత్ నానాటికీ శక్తిమంతంగా ఎదుగుతుండడం.. ఐకమత్య భావన పెరుగుతుండడం దేశ శత్రువులకు కంటగింపుగా

### ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలతో

# నేలవాలిన వరి



2లో

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన ధాన్యం..**

**ఇరవై రోజులుగా కొనుగోళ్లు లేక ఎక్కడికక్కడ ధాన్యం కుప్పలు**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**

**పిడుగుపాటుతో ఇద్దరు మృతి**

మెదక్ వాజేడు: ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చాయి. చాలా చోట్ల కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం నీటి పాలవగా.. కొన్నిచోట్ల కోతకు వచ్చిన వరిపంట పొలాల్లోనే నేలకొరిగింది. దీనితో అన్నదాుతలు ఆందోళనలో పడిపోయారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్టు ప్రకటించి ఇన్నిరోజులైనా ఇంకా కొనుుగోళ్లు ఊపందుకోలేదని.. వర్షాలతో తమ ధాన్యం తడిసి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తుున్నారు. ఇప్పటికే ఆరిపోయి తేమశాతం తగ్గిన వడ్లు కూడా వర్షానికి తడిశాయని, మళ్లీ ఆరబెట్టాల్సి వస్తోందని వాపోతుున్నారు. ప్రతీ గింజ కొంటామని ప్రభుత్వం ప్రకటించిందని..



48 గంటల్లో ఖాతాల్లోకి ఉచిత గ్యాస్ డబ్బులు

# మహిళలకు మహర్దశే!

రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు నాదీ హామీ

ముందుగా డబ్బు కట్టక్కర్లేని విధానాన్నీ తెస్తాం

నా పాలనలో నాసిరకం మద్యం ఉండదు

ఆర్థిక రాజధానిగా విశాఖ.. రైల్వే జోన్‌కు ఓకే

ఓర్వకల్లులో 320 ఎకరాల్లో డ్రోన్ హబ్: సీఎం

పండగ వాతావరణంలో కార్యక్రమం

స్టవ్ వెలిగించి స్వయంగా టీ కాచిన బాబు

2లో

శ్రీకాకుళం: రాష్ట్రంలో ఏ కార్యక్రమాన్నైనా అక్కచెల్లెమ్మలను దృష్టిలో పెట్టుకునే టీడీపీ ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళలకు రాజకీయాల్లోను, ఉద్యోగాల్లోను రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని వెల్లడించారు. ఇదే కోవలో.. మహిళల వంటింటి కష్టాలు తీర్చడం కోసం ఉచిత గ్యాస్ సిలిండర్లను కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఉచిత సిలిండర్...సూపర్ సిక్స్‌లోని మరో హామీ. శుక్రవారం ఈ ఎన్నికల వాగ్దానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో నిర్వహించిన ప్రజావేదిక.. దీపం-2 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం ఆయన ఈదుపురం గ్రామంలో దీపం పథకం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండరును అందించారు. గ్యాస్ వెలిగించి టీ పెట్టి ఇంటి కుటుంబసభ్యులతోపాటు సరదాగా ఆస్వాదించారు. గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుకున్న లబ్ధిదారులను వారి ఇళ్లలో కలుసుకున్నారు. అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'మొన్నటి ఎన్నికలలో నరకాసుర వధ జరిగింది. చెడుపై మంచి గెలిచింది.



## నేడో, రేపో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు?

కొలిక్కి వచ్చిన కసరత్తు...3 సీట్లకు ముగ్గురేసి చొప్పున జాబితా సిద్ధం

అభ్యర్థుల పేర్లను ఖరారు చేయనున్న జాతీయ ఎన్నికల కమిటీ

హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. రెండుమూడురోజుల్లో మూడు స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఖరారు చేయనుంది. ఒక్కో స్థానానికి మూడేసి పేర్లతో జాబితాను రూపొందించి ఢిల్లీలోని జాతీయ ఎన్నికల కమిటీకి పంపించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు వచ్చే ఏడాది మార్చి 29తో ఖాళీ కానున్నాయి.

2లో

# షర్మిల భద్రతపై సీఎంతో మాట్లాడతా



వాళ్ల సోషల్ మీడియా లెక్క తీస్తున్నాం

సనాతన ధర్మ పరిరక్షణకే కట్టుబడ్డాం

అస్థిరత్వాన్ని ఎన్నటికీ అంగీకరించం

సేనలోనూ నరసింహ వారాహి గణం

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కల్యాణ్

## కాంగ్రెస్ రంగు బయటపడింది: మోదీ

ప్రధానమంత్రి మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ అసలు రంగు బయటపడిందని అన్నారు. బడ్జెట్‌కు మించి గ్యారంటీలు ఇవ్వొద్దంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందించారు.





## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తులు

నాందేడ్: ఇప్పటికే తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాలలో సంచలన విజయాలు నమోదు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలోనూ భాగ స్వామ్య పక్షాలతో కలిసి విజయం సాధించి దక్షిణాదిలో బీజేపీ దూకుడుకు ముకుతాడు వేసేందుకు గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టింది.



## ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

ఖర్గేజీ.. గ్యారెంటీలతో మొదటికే మోసమని ఇప్పుడర్థమైందా?

గాలి హామీలిస్తే ఆర్థిక సంక్షోభమేనని ఇప్పుడు బోధపడిందా?

తెలంగాణలో తప్పు చేస్తున్నప్పుడు గుర్తు రాలేదు ఎందుకు?

ఒక్క ఏడాదిలోనే రాష్ట్రానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది

ఈ పతనం నుంచి కోలుకోవడం ఇక అసాధ్యమే: కేటీఆర్

హైదరాబాద్: ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గాలిమాటల గ్యారెంటీలతో మొదటికే మోసం వస్తుందన్న విషయం కాంగ్రెస్ నేతలకు ఇప్పుడు అర్థమయిందా? అంటూ దుయ్యబట్టారు. గ్యారెంటీల మాటున తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసం క్షమించలేనిదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు కర్ణాటక గ్యారెంటీలపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

2లో

# ప్రణాళిక బద్ధంగా ఇంటింటి సర్వే చేపట్టాలి

## సంగారెడ్డి లోనిశివాజీ నగర్, ఇరిగిపల్లి లో ఇంటింటి సర్వే పరిశీలించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ,నవంబర్ 01(డైలీ రిపోర్ట్):** ప్రణాళిక బద్ధంగా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని శివాజీ నగర్, సంగారెడ్డి మండల పరిధిలోని ఇరిగిపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొన్ని ఇండ్లను సందర్శించి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు . సమగ్ర సర్వే లో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య ,ఉద్యోగ, రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు బ్లాక్ ల వారీగా ఇండ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోనని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు. సర్వే కోసం అవసరమైన ఇంటి జాబితా, ఫారాలు, స్టిక్కర్లు కలెక్టరేట్ ద్వారా తీసుకోవాలన్నారు. ఇంటి జాబితా ప్రక్రియను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ప్రారంభించేలా చూడాలని తహసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మా లో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. ఇంటి జాబితా ఫారం లో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఇరిగిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటం చూసి ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు నమోదు పెంచడానికి ఉపాధ్యాయులు సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మండల ప్రత్యేకధికారి ఖాసీం బేగ్,తాహసిల్దార్ దేవదాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, భరోసా ,సైబర్ నేరాల పై అవగాహన




మహబూబాబాద్, నవంబర్ 01(డైలీ రిపోర్ట్): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం ఎస్ఐ సునంద, పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల పైన విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్ఐ సునంద మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటియం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని,వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు.మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారుఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712656935 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ పాషా, వాణి ప్రియాంక, అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్, భరోసా సిబ్బంది, జయశ్రీ, బేబీ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అస్థిరతకు యత్నాలు!

(మొదటి పేజీ తరువాయి)

మారిందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే దేశంలో అస్థిరత, అరాచకం సృష్టించేందుకు బాహ్య, అంతర్గత శత్రువులు పన్నాగాలు పన్నుతున్నారని విమర్శించారు. ఖలిస్థానీ ఉగ్రవాదుల విషయంలో కెనడా–భారత్ దౌత్య సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా దీపావళి నాడు ఆయన జవాన్లతో గడిపారు. గుజరాత్‌లోని రణ్ ఆఫ్ కచ్ జిల్లాలోని సర్ క్రీక్ లైన్ వద్ద త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్ సిబ్బందితో సంభాషించారు. అలాగే సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నర్మద జిల్లాలో ఏకతా విగ్రహం వద్ద నివాళులు అర్పించి.. అక్కడకు వచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దేశ సరిహద్దులపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.అంగుళం భూమిని కూడా వదులుకునేది లేదన్నారు. 'సర్ క్రీక్ ప్రాంతాన్ని యుద్ధరంగంగా మలిచేందుకు గతంలో ప్రయత్నాలు జరిగాయి. మన శత్రువు ఎంతో కాలంగా దీనిపై కన్నేసింది. దౌత్యం పేరిట కబళించాలని చూసింది. కానీ నాడు గుజరాత్ సీఎంగా ఉన్న నేను ఆ కుయుక్తులపై గళమెత్తాను. మీరంతా (సైనికులు) రక్షణ కవచంలా నిలిచినందున మాకెలాంటి ఆందోళనా లేదు. ఇది మన శత్రువుకు కూడా తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. అయితే దేశం లోపల, వెలుపల కొన్ని శక్తులు, వికృత మనస్తత్వాలు కలిగినవారు.. వక్రీకరించిన ఆలోచనలతో ఉన్నవారు.. అరాచకం, అస్థిరతల సృష్టికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అర్బన్ నక్సల్స్ దేశాన్ని చీల్చాలని చూస్తున్నారని.. వారితో ఎవరెవరికి బంధం ఉందో గుర్తించాలని ప్రజలకు పిలుపిచ్చారు. ఇక కచ్ ప్రాంతంలో పర్యాటక రంగానికి అధిక అవకాశాలు ఉన్నాయన్నారు..

# కాంగ్రెస్ రంగు బయటపడింది: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. హామీలు ఇవ్వడమే సులభమే అయినప్పటికీ వాటిని అమలు చేయడం కష్టం, అసాధ్యమన్న సంగతి కాంగ్రెస్‌కు తెలుసని పేర్కొన్నారు. అమలు చేయలేమని తెలిసినప్పటికీ హామీలు, గ్యారంటీల పేరిట ఆ పార్టీ ప్రజలను దగా చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలో ఒక గ్యారంటీని రద్దు చేయాలని చూస్తు న్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా మారిందన్నారు. తెలంగాణలో రుణ మాఫీ కోసం రైతులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ దుష్ట రాజకీయాలకు పేదలు, రైతులు, యువత, మహిళలు తీవ్రంగా నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల హరియాణా ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అబద్ధాలను తిరస్కరించారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే అధ్వాన్న పరిపాలనకు, దిగజారిన ఆర్థిక వ్యవస్థకు, వనరుల లూటీకి ఓటు వేసినట్లేనని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని వెల్లడించారు. కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే హామీలు అమలు కాకపోవడమే కాదు, ఉన్న పథకాలు సైతం రద్దవుతాయని విమర్శించారు. కాంగ్రెస్ సంస్కృతి అయిన బూటకపు హామీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు.

# మహిళలకు మహర్దశే!

(మొదటి పేజీ తరువాయి)

"నా మీటింగ్‌లో ఆర్భాటాలు ఉండవు. బలవంతంగా జనాలను తీసుకురాబోం. చెట్లను తొలగించబోం. కొత్తగా మొక్కలను నాటుతాం. ఏ రాజకీయ నాయకుడైనా ప్రజాసేవకుడిగా ఉండాలి. కానీ, గడిచిన ఐదేళ్ల సంగతి వేరు. అప్పట్లో సమావేశాలకు జనాలను బలవంతంగా తీసుకువచ్చేవారు. జనాలు పారిపోకుండా కందకాలు తవ్వేవారు. గుండెల్లో అభిమానం ఉండాలి. తీసుకువస్తే అభిమానం రాదు. ఏం తమ్ముళ్లూ....దీపావళి బాగా చేసారా..? జ్ఞాపకం ఉందా దీపావళి ఎందుకు చేస్తున్నాం..? నరకాసురుడ్ని వధించినప్పుడు దీపావళి చేసుకుంటున్నాం. మొన్నటి ఎన్నికల్లో నరకాసురుడ్ని వధ చేశాం. చెడు మీద మంచి గెలిచిన రోజు. మొన్నటి ఎన్నికల్లో ఇక్కడుండే నరకాసురుడ్ని ఓడించాం. ఏకంగా 93 శాతం స్ట్రయిక్ రేటు సాధించాం. పార్టీ చరిత్రలోనే ఇన్ని సీట్లు గెలవలేదు. 1994లో గెలిచాం కానీ.. ఇన్ని సీట్లు లభించలేదు""1997లో బాలికా శిశు సంరక్షణ పథకం పెట్టాను. ఆరోజున సైకిళ్లు ఇచ్చాను. ప్రభుత్వం నుంచి ఇచ్చేవాటిని మహిళల పేరుతోనే ఇచ్చాం. ఓ అన్నగా ఉండాలన్న ఉద్దేశంతో ఆడబిడ్డలకు పెళ్లికానుకలు అందించాం. ఆడబిడ్డలకు సమాజంలో గౌరవం ఉండాలి. అప్పుడే కుటుంబం.. గ్రామం.. రాష్ట్రం బాగుంటుంది. నేను, పవన్ కల్యాణ్ ఒకటే చెప్పాం. మేము రాగానే మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నాం.. ఇస్తున్నాం. అప్పుడప్పుడు చెల్లెమ్మలు మరిచిపోతున్నారు. ఈ గ్యాస్ వల్ల నేను గుర్తుకు వస్తాను"" అని చంద్రబాబు చమత్కరించారు. అమరావతి: ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందించే పథకాన్ని శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే మొదటికే మోసం వస్తుందని నిప్పులు చెరిగారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు ఆ రాష్ట్ర బడ్జెట్ గుర్తు రాలేదా? అని ఆరు గ్యారెంటీలతో వల వేసినప్పుడు తెలంగాణ బడ్జెట్ గురించి తెలియదా? అని నిలదీశారు. అనాలోచితంగా ఇచ్చే కాంగ్రెస్ గ్యారెంటీలతో భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందని ఇప్పటికైనా మల్లికార్జున ఖర్గే గుర్తించినందుకు సంతోషమని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని, అన్ని రంగాల్లో తెలంగాణ వెనక్కి వెళ్లిందని, పాలన మొత్తం ఫ్రం ఢిల్లీ, టు ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్టుగా తయారైందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని వెల్లడించారు. దీపావళి సందర్భంగా నెటిజన్లతో ఎక్స్ వేదికగా గురువారం ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. 'ఆస్క్ కేటీఆర్' పేరుతో గంటన్నరపాటు సాగిన ఇష్టాగోష్ఠిలో ఆయన తన అభిప్రాయాలు పంచుకున్నారు. 'ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు పార్టీలను బలోపేతం చేసేందుకు దేశంలోని అనేక పార్టీల నేతలు పాదయాత్రలు చేస్తున్నారు. మీరెప్పుడు చేస్తారు?' అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు స్పందనగా 'కచ్చితంగా పాదయాత్ర ఉంటుంది' అని కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన శాపంగా మారిందని దుయ్యబట్టారు. 'ఆదాయ వనరుల నుంచి మొదలుకొని రాష్ట్రంలో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లినయ్. నిరుద్యోగిత పెరిగింది.. రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోతున్నయి. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నయో తెల్వది. కాంగ్రెస్ పాలన వల్ల జరిగిన, జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదు' అని పేర్కొన్నారు. పది నెలల కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేసిన ఒక మంచిపని కూడా గుర్తుకు రావడం లేదని ఎద్దేవాచేశారు. అబద్ధపు హామీలతో ఎన్నికైన కాంగ్రెస్ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేమని దుయ్యబట్టారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులకు దిగుతున్నారని విమర్శించారు. అలాం టి వేధింపులకు తాము భయపడేది లేదని తేల్చిచెప్పారు. దొడ్డువడ్లకూ బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ బోగస్‌గా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసి మద్దతు ధరలేక, రైతుబంధు రాక నష్టపోతున్న రైతుల తరఫున పోరాడుతామని స్పష్టంచేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్‌కు అధికారం పోవడం ఖాయమని, ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు పోవడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారుతుందని పేర్కొన్నారు.

తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగలేదని కేటీఆర్ గుర్తుచేశారు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో తన కుటుంబసభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు ఈ రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురయ్యానని ఆవేదన వ్యక్తంచేశారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నా అసలైన ఎజెండా అవినీతి మాత్రమేనని కేటీఆర్ పునరుద్ఘాటించారు. మూసీ బ్యూటిఫికేషన్‌కు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన అనేది దేశంలోనే అతిపెద్ది సాం అని తెలిపారు. కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని హైడ్రా పనిచేస్తున్నదని, ఇప్పటి వరకు ఒక పెద్ద బిల్డర్‌ను కూడా హైడ్రా ముట్టుకోలేదని, పేద, మధ్యతరగతి ప్రజలను మాత్రం నిర్దయగా దోచుకున్నదని ఆందోళన వ్యక్తంచేశారు.

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలతో నేలవాలిన వరి



క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని మండిపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే 156 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కొనుగోళ్లు మాత్రం మొదలుకాలేదు. దీంతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం హఠాత్తుగా కురిసిన వర్షంతో రైతులు ఆగమాగమయ్యారు. వీర్నపల్లి, రుద్రంగి మండల కేంద్రాల్లో టార్పాలిన్లు లేకపోవడంతో వడ్లు తడిసిపోయాయి. రుద్రంగి మండలం పరిధిలో రైస్‌మిల్లర్లు ధాన్యం దింపుకోబోమని చెప్తున్నారని రైతులు వాపోతున్నారు.? మరోవైపు ఉమ్మడి మెదక్ జిల్లాలో గురు, శుక్రవారాల్లో కురిసిన వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. దుబ్బాక, మెదక్, నర్సాపూర్, కొల్చారం, చిన్నశంకరంపేట, కౌడిపల్లి, చిలప్‌చెడ్, నిజాంపేట, హత్నూర మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యం నీటిపాలైంది. వర్షాల నేపథ్యంలో కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో శుక్రవారం గంటకుపైగా వాన కురిసింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపైకి వరద చేరింది. కుంటాల మండలంలో కోతకు వచ్చిన వరి నేలవాలింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి, జైపూర్ మండలాల్లో సుమారు 4000 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. భీమిని, కన్నెపల్లి మండలాల్లో వందల ఎకరాల్లో పత్తి తడిసిపోయింది.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తులు

భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటు అంశంలో ఎటువంటి భిన్నాభిప్రాయాలు లేకుండా సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.ఈ మేరకు ఏఐసీసీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సచిన్ పైలెట్‌లు బుధవారం మహారాష్ట్రలోని నాందేడ్‌లో పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించి నాయకులు, పార్టీ శ్రేణులకు ఎన్నికల రూట్ మ్యాప్‌పై దిశానిర్దేశం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకునేలా కృషిచేయాలంటూ వారికి సూచించారు.

# సికింద్రాబాద్-పుణే మధ్య వందే భారత్ రైలు

గతంలోనే ఈ మార్గాన్ని రైల్వేబోర్డు నోటిఫై చేసినా.. రైల్ రేక్ సిద్ధంగా లేకపోవటంతో ప్రారంభించలేదు. ఈ క్రమంలో త్వరలో ఈ రైలును పట్టాలెక్కించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అది ముగిశాక ప్రారంభించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య శతాబ్ది సర్వీసు కొనసాగుతోంది. అది రోజూ మధ్యాహ్నం సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. వందే భారత్‌ను ఉదయమే బయలుదేరేలా నడిపే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెప్తున్నాయి.వందే భారత్ రైళ్లలో స్లీపర్ కేటగిరీ త్వరలో పట్టాలెక్కబోతోంది. ఇటీవలే నమూనా రైలు సిద్ధమైంది. ఆ రైలు రేక్స్ తయారవుతున్నాయి. ట్రయల్‌రన్ తర్వాత వాటిని ప్రారంభించనున్నారు. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 16 రూట్లను ఈ రైళ్లకోసం ఖరారు చేశారు. మరిన్ని మార్గాలను కూడా ఎంపిక చేయనున్నారు. సికింద్రాబాద్%-%పుణే మధ్య వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపే అంశాన్ని కూడా రైల్వే బోర్డు పరిశీలిస్తోంది.ఈ నగరాల మధ్య ప్రస్తుతమున్న పుణే శతాబ్ది రైలు సికింద్రాబాద్‌లో మధ్యాహ్న సమయంలో ప్రారంభమవుతోంది. కానీ రాత్రివేళ సర్వీసు పెట్టాలన్న డిమాండ్ చాలా కాలం నుంచి ఉంది. ఈ క్రమంలో రాత్రివేళ వందే భారత్ స్లీపర్ సర్వీసును ప్రారంభించి.. ఆ తర్వాత సాధారణ వందే భారత్‌ను శతాబ్ది స్థానంలో ప్రవేశపెట్టాలన్నది రైల్వే యోచన అని సమాచారం.సికింద్రాబాద్%-%నాగ్‌పూర్ మధ్య 20 కోచ్‌లతో వందే భారత్ రైలు సేవలు మొదలైన విషయం తెలిసిందే. అయితే ఈ రెండు నగరాల మధ్య నిత్యం నాలుగు రైళ్లు నడుస్తున్న నేపథ్యంలో వందే భారత్‌కు డిమాండ్ లేకుండా పోయింది. ఆక్యుపెన్సీ రేషియో 20 శాతం కూడా ఉండటం లేదు. నెల గడుస్తున్నా దీనికి ఆదరణ పెరగకపోవటంతో కోచ్‌ల సంఖ్యను తగ్గించి.. ఎనిమిది కోచ్‌లకే పరిమితం చేయాలని భావిస్తున్నారు.

# ఒక్క రూపాయి కూడా నిధులు డ్రా చేయలేదు

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేకపోతున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య



**మహబూబాబాద్ / కొత్తగూడ, నవంబర్ 01(డైలీ రిపోర్ట్):** కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం రోజున స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ... గత రెండు రోజులుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు పనులు చేయకున్నా కానీ బిల్లులు డ్రా చేసుకున్నారని ఒక అవాస్తవాన్ని తీసుకవచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలు కొత్తగూడ, గంగారం మండలాలు ఇట్టి ప్రాంతాలు అభివృద్ధి దశలో ఉండాలని దృఢ సంకల్పంతో మంత్రి సీతక్క వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ పరంగా నిధులు సాంక్షన్ చేశారు. ఇట్టి పనులు నాణ్యత పాటించి ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పనులు మెరుగ్గా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు కాంట్రాక్టులు ఎవరైనా సరే నాణ్యత పాటించాలని ఏఈడిఈ లను కోరారు. వందల కోట్ల రూపాయలు ఉమ్మడి మండలాలకు నిధులు సాంక్షన్ చేసి ప్రజల మన్ననలు పొందుతున్న మంత్రి సీతక్క.... పరిపాలన వారి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. ఉమ్మడి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పనులు చేయకుండా ఎక్కడ కానీ ఒక్క రూపాయి కూడా నిధులు డ్రా చేయలేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్పిస్తున్న వారి మాటలు అవాస్తమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలకు నిస్వార్ధంగా సేవలు అందిస్తూ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులను కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నా చిన్నారికి ప్రాణం పోయండి తల్లి వేడుకోలు చిట్టి తల్లిని కాపాడుదాం...



**మహబూబాబాద్ / కొత్తగూడ, నవంబర్ 01(డైలీ రిపోర్ట్):** ఓ తల్లి..... నా బిడ్డను బ్రతికించండి అంటూ వేడుకుంటుంది..... వైద్యం చేయించడానికి ఆ కుటుంబం తల్లడిల్లుతోంది. ప్రభుత్వమో, దాతలో తమను ఆదుకోవాలని ఆవేదనతో వేడుకొంటుంది ఆ కుటుంబం. వివరాల్లోకి వెళితే... మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రానికి చెందిన బాల్య స్వప్న,శ్రీకాంత్ దంపతుల పాప షైనీ 11 నెలల పాప తరచుగా అనారోగ్యం పాలవుతున్న పాపను ఆసుపత్రిలో చూపించగా ఆ పాప గుండెకు రంధ్రం ఏర్పడిందని.. తక్షణమే శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణానికే ముప్పు అని వైద్యులు చెప్పారు. దీంతో తల్లిదండ్రులు నిశ్చేష్టులయ్యారు. కూలి పనిచేస్తేనే పూట గడిచేదని, అలాంటిది రెండున్నర లక్షల ఖర్చు అవుతాయని చిన్నారి శస్త్రచికిత్సకు అవసరమైన డబ్బు ఎక్కడి నుంచి తీసుకురావాలని విలపిస్తున్నారు. దాతలు సాయం చేసి ఆదుకోవాలని ఆ కుటుంబం కోరుతున్నారు. ఇండియన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్: 846065206, ఐఎఫ్ఎస్సి కోడ్:ఐడిఐబి 000కె084, ఫోన్ పే 9949993216, 8499083216 నెంబర్ కు సాయం చేసే వారు సంప్రదించాలన్నారు.

## యాంటీ నార్కోటిక్ బ్యూరో, సే నో టూ డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

### కొత్తగూడ ఎస్ఐ పోలోజు కుశ కుమార్

మహబూబాబాద్ / కొత్తగూడ,నవంబర్ 01 (డైలీ రిపోర్ట్): కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి సే నో టూ డ్రగ్స్ పోస్టర్ ను కొత్తగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పోలోజు కుశ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొత్తగూడ యస్ఐ పోలోజు కుశ కుమార్ మాట్లాడుతూ జీవితం చాలా విలువైనది, రండి నాతో చేతులు కలపండి. మన దేశ భవిష్యత్తు మన యువత చేతిలోనే ఉందని అన్నారు. కానీ కొంతమంది తాత్కాలిక ఆనందం కోసమో, క్షణికమైన ఒత్తిడి నుంచి బయటపడటం కోసమో లేదంటే సహచరుల ప్రభావం వల్లనో, స్టైల్ కోసమో డ్రగ్స్కు ఆకర్షితులు కావడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు తెలిసి తెలియని వయసులో, సమ వయస్కులా ద్వారా డ్రగ్స్ కి అలవాటు పడి బానిసలుగా మారి వారి బంగారం లాంటి భవిష్యత్ ను, చేతులారా సర్వ నాశనం చేసుకుంటున్నారు. కావున ఎవ్వరు కూడా డ్రగ్స్ కి అలవాటు పడకుండా మంచి లక్షణాలను, ఉన్నత విలువలను అలవర్చుకొని భావి భారత మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా, వినియోగిస్తున్నా వెంటనే యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. తదనంతరం కార్యక్రమానికి హాజరైనా అధికారులు, ఉపాధ్యాయులు,ఐకేపి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులచే సే నో టూ డ్రగ్స్ ప్రతిజ్ఞ ను యాంటీ డ్రగ్ సోల్జర్ డాక్టర్ పుల్సం సాంబయ్య అందరిచే చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ యంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, జిజెసి ప్రిన్సిపాల్ వెంకన్న, లెక్చరర్ కొర్ర పడతయ్య, జోగ సంపత్,ఐకేపిఏపియం శ్రీనివాస్,వీరాస్వామి, సాంబయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** విద్యార్థుల కాస్మోటిక్ చార్జెస్ మరియు డైట్ చార్జెస్ పెంచిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపిన మహాత్మ జ్యోతిబాపూలే ఇచ్చోడ మండలంలోని నరసాపూర్ బాలుర పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వెనకబడిన వర్గాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికి చేదోడు వాదోడుగా మంచి సదుద్దేశంతో కాస్మోటిక్స్ మరియు డైట్ చార్జీలు పెంచడం జరిగింది.తద్వారా విద్యార్థులకు భవిష్యత్తుకు పెద్ద పీఠ వేయడం జరిగింది. కావున విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు, సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ సంగీత ఏటీపీ నారాయణ ఇంచార్జ్ ఏటీపీ షకీల్ హైమద్ డిడబ్ల్యు నందా ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

## మాల మహా గర్జనను జయప్రదం చేయండి

### వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు దేవిశ్రీ ప్రసాద్



**పిఠాపురం, నవంబర్ 01 (డైలీ రిపోర్ట్) :** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా అఖిల భారత మాల సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు, వర్గీకరణ వ్యతిరేక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్దాంతపు కొండబాబు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఉప్పులేటి దేవిశ్రీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 26వ తేదీన భారత రాజ్యాంగం దినోత్సవం రోజున గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో నిర్వహించబోయే మాల మహా గర్జనను విజయవంతం చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని పునః సమీక్షించాలని, దానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయడానికి పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు. స్వార్థపూరిత రాజకీయాల కోసం దళితులని చీల్చ వద్దని ఆయన కోరారు. సుప్రీంకోర్టులో కేసు వేసి వర్గీకరణ జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక జేఏసీ రాష్ట్ర చైర్మన్ పండు అశోక్ కుమార్, బీఎస్పీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి ఖండవల్లి లోవరాజు, బీఎస్పీ నాయకుడు ఏనుగుపల్లి కృష్ణ, ఆంధ్రా మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు దల్లి శ్రీనివాస్, పోతుల నాగరాజు, తంతడి కిరణ్, పివి రావు మాల మహానాడు బత్తిన శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏఐటీయూసీ పోరాటం చేసి ఉద్యమాలు చేసి కార్మికులకు ప్రభుత్వం ద్వారా యాజమాన్యం ద్వారా రావలసిన లబ్ధి సంక్షేమ ఫలాలు అందించడంలో భారత దేశంలో మొదటి స్థానంలో నిలిచింది ఏఐటీయూసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఉద్యమాలు ధర్నాలు చేసి కార్మికులకు అండగా నిలిచి హక్కుల కోసం పోరాడుతూ 105 సంవత్సరాల నుండి కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం ఏఐటియుసి కార్మిక సంఘం స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31వ తేదీన ఆవిర్భవించి దేశవ్యాప్తంగా కార్మికులకు అండగా నిలిచిన ఏకైక సంఘం ఏఐటీయూసీ కార్మిక సంఘం ఈరోజు కార్మికులు ఎంతో కొంత లబ్ధి పొందుతూ జీవనాన్ని కొనసా.



## తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా జ్యోతుల నెహ్రూ

### హర్షం వ్యక్తం చేసిన జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు



**పిఠాపురం, నవంబర్ 01 (డైలీ రిపోర్ట్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా కాకినాడ జిల్లా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు జగ్గంపేటలో గల జ్యోతుల నెహ్రూ స్వగృహంలో జ్యోతుల నెహ్రూను కలిసి జ్యోతుల శ్రీనివాసు గజమాలతో సత్కరించారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మెట్టప్రాంత సీనియర్ నాయకుడు, అపర భగీరథులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అయిన జ్యోతుల నెహ్రూని కలియుగదైవం అయినటువంటి వెంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... సనాతన హిందూధర్మం పట్ల అంకితభావం గల, సనాతన ధర్మం కాపాడే విషయంలో జ్యోతుల నెహ్రూ తనదైన శైలిలో కాపాడగలుగుతారని, అదేవిధంగా గతం జ్యోతుల నెహ్రూ అనేక యజ్ఞయాగాదులు చేస్తూ హిందుత్వం పట్ల విశ్వాసం కలిగి, అంకితభావంతో హిందూ దేవిదేవతల పట్ల చాలా గౌరవంగా ఉండే వ్యక్తి అని జ్యోతుల నెహ్రూకి శుభాకాంక్షలు తెలియజేస్తూన్నానన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూని తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యునిగా నియమించినందుకు ఎన్డీయే నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. జ్యోతుల శ్రీనివాసు వెంట దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ మాజీ చైర్మన్ కందా శ్రీనివాసు, దుర్గాడ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు కోమ్మూరి కృష్ణ, మొగిలి శ్రీను, జ్యోతుల సీతరాంబాబు, సఖినాల రాంబాబు, జ్యోతుల వాసు, మేడిబోయిన శ్రీను, జ్యోతుల శివ, కాపారపు వెంకటరమణ (పూసలు), కొలా శివ, జ్యోతుల వీరబాబు, సఖినాల లచ్చబాబు, జ్యోతుల శివశంఖర్ తదితరులు పాల్గొన్నారు.






# పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో

# రాష్ట్రవ్యాప్త పాదయాత్ర: కెటిఅర్

**హైదారాబాద్, నవంబర్ 01(డైలీ రిపోర్ట్):** పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తానని భాతర రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ తెలిపారు. దీపావళిరోజు నెటిజన్లతో జరిగిన సామాజిక మాధ్యమం ఎక్స్ సంభాషణ అక్స్ కెటిఅర్ లో ఈ మేరకు కెటిఅర్ తెలిపారు. పలువరు ప్రత్యేకంగా ఈ అంశంలో కెటిఅర్ అభిప్రాయాన్ని కోరారు. దేశంలోని అనేక పార్టీల నేతలు, ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అద్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరేప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కెటిఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కెటిఅర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం**

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశాలు ఏమాత్రం లేవు%% అందుకే అబద్ధాల మీద, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదన్నారు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేమన్నారు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది అన్నారు. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్ గా మారిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్ పాలనలో జరిగుతున్న పతనం నుంచి తెలంగాన కోలుకోవడం అసాద్యం**

నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని అయితే కొత్త ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనం అయిందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలుకొని వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగితక పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వదిలి వెళ్ళిపోతున్నాయన్నారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు

**ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత భాధ్యత**

ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడం పైన ప్రధానంగా దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు తీసుకున్న నిర్ణయాలలో పారదర్శకత పైన ప్రజల తరఫున కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అప్పుడే బలమైన ప్రజా వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని రాజ్యాంగబద్ధంగా మార్చే అవకాశం ఉన్నదా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మరో నాలుగు సంవత్సరాలు వేచి ఉండాల్సిందే అన్నారు. అయితే ప్రజలు ఐదు సంవత్సరాల కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాబట్టి దాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి అయిదు సంవత్సరాలు పూర్తికాలిక పదవిలో ఉంటారా లేదా ఓటుకు నోటు వలన బిజెపికి వెళ్తాడా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూస్తే ఎప్పుడూ ఎలాంటి పరిణామైనా జరగవచ్చు అన్నారు

**రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం**

మేము అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఏనాడు ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదన్నారు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.

నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తాను. రైవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాతా ఈ నీచమైన రాజకీయ సంస్కృతి అత్యంత హీనమైన దశలో రాష్ట్రం ఉన్నది . అయితే ఈ నీచమైన దశకూడా త్వరలో ముగిసిపోతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు

**మూసీ, హైడ్రా పైన కెటిఅర్**

చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసి బ్యూటిఫికేషన్ కి మేము వ్యతిరేకం కాదు కానీ మూసి లూటిఫీకేషన్ కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ది అవినీతి స్కాం అవుతుందన్నారు. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్ ని కూడా హైడ్రా ముట్టుకోలేదు, కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్దయగా దోచుకున్నదన్నారు .మూసీ నది ప్రక్షాళన అనేది దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కామ్ గా నిలవబోతున్నది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం

కాంగ్రెస్ పార్టీ పాలన ప్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా

కాంగ్రెస్ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాన కోలుకోవడం అసాద్యం

ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత భాధ్యత

బిఅర్ ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం

పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తానని తెలిపారు

కెసిఅర్ గారు సంపూరణం అరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు

పార్టీ నేతలపై వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు

రాష్టంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి

మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారు

సామాజిక మాధ్యమం ఎక్స్ లో కేటీఆర్ ప్రజలతో సంభాషణ



**మా సోషల్ మీడీయా వారియర్లు గొప్పగా పనిచేస్తున్నారు**

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్ గా మారారన్నారు. ఈ అంశంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు అనేక అంశాలను చర్చించాము. పార్టీ తరఫున ఏం ఆశించకుండానే అద్భుతంగా పనిచేస్తున్నారని, వారి మద్దతును పార్టీకీ సోషల్ మీడియా వారియర్లు అందిస్తున్నారన్నారు. ఇంత బలమైన సోషల్ మీడియా బృందాన్ని కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.త్వరలోనే ఒక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్కి మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన స్రవంతి మీడియాకి ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమే అన్నారు.

**కెసిఅర్ గారి అరోగ్యం, రాజకీయాలపైన కెటిఅర్ స్పందన**

తెలంగాణ రాష్ట్రం ఉన్నన్ని రోజులు తెలంగాణ పదం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు నిలిచే ఉంటుందన్నారు. కెసిఆర్ గారు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నారని, ఆయన పార్టీని, తమ నాయకులందరికీ ఎప్పటికప్పుడు ఆయా అంశాల పైన మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కొత్తగా ఎన్నికైన ఈ ప్రభుత్వానికి ఇచ్చిన 420 హమీలు అమలు చేసేందుకు సరిపడా సమయం ఇచ్చారన్నారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తామన్నారు

**పోలీసు వేధింపులపైన హెచ్చరిక**

ప్రస్తుతం తమ విధులు మరిచి, చట్ట విరుద్ధంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపుల విషయంలో ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొంతమంది పోలీసు అధికారులు బిజీగా ఉండడం వలన శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హెూంమంత్రి అవసరం ఉందన్నారు. మేము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించమని తెలిపారు. మతపరమైన హింస వాంఛనీయం కాదన్నారు. హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ నగరంలో నెల రోజులపాటు ఎలాంటి కారణం లేకుండా 144 సెక్షన్ విధించడం షాక్ కు గురి చేసింది అన్నారు. ఏదో అత్యంత కీలకమైన అంశం సరిగా లేకుంటేనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు.

**పలు ఇతర అంశాలపై కెటిఅర్ స్పందన:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. అనేక అంశాలు రెండు పార్టీల నాయకులు కుమ్మకై పనిచేస్తున్న విషయం ప్రజలందరికీ అర్థమవుతుంది అని తెలిపారు

ఇచ్చిన హామీలను తప్పుతున్న కాంగ్రెస్ లాంటి పార్టీల పైన చర్యలు తీసుకునేందుకు ప్రజలను పదేపదే మోసం చేయడానికి అరికట్టేందుకు బలమైన ఎన్నికల సంస్కరణలు అవసరమన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లోను జాతీయ పార్టీలను ప్రజలు నమ్మవద్దని అక్కడి స్థానిక పార్టీలకు ఓటు వేయాలన్నారు తమిళనాడు విజయ్ దళపతి ప్రారంభించిన రాజకీయ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు రాజకీయపరమైన అంశాల పట్ల విభేదాలే తప్ప తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి అగ్ర నాయకులందరితో వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉన్నదన్నారు ప్రజలే సాధారణ వ్యక్తులను నేతలుగా తయారు చేస్తారని తన నమ్మకం అన్నారు బిఆర్ఎస్ పార్టీ బలంగా తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబం, తన స్నేహితులు, కుటుంబ సభ్యుల వల్లనే తనకు నిత్యం స్ఫూర్తి అభిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండే అవకాశం వలన మాకు నిబద్ధత కలిగిన, బలమైన నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం ఇచ్చింది. నిజం కన్నా పర్సెప్షన్, పీపుల్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని గత ఎన్నికల ఓటమి మాకు నేర్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలు ప్రజల్లో అవాస్తవికమైన ఆశల్ని రేకెత్తించాయని, రెండుసార్లు వరుసగా గెలవడంతో యాంటీ ఇన్ కంబెన్సీ కూడా తమ ఒటమి విషయంలో కొంత ప్రభావం చూపింది. పార్టీ మారిన 10 మంది అసెంబ్లీ స్థానాలు ఉప ఎన్నికలు తప్పకుండా వస్తాయన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం బిజెపి చేస్తున్న మరొక జుమ్లా అయి ఉంటుందని, అయితే వారు తీసుకువచ్చే చట్టం ఎలాంటిదో చూడాల్సిన అవసరం ఉందన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది అసాధ్యం అని తెలిపారు గ్రూప్ వన్ అభ్యర్థుల తన పూర్తి మద్దతు ఉంటుందన్న కెటిఅర్, పార్టీ తరఫున వారికి అండగా ఉంటామన్నారు. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకువస్తాం.

సినియర్ జర్నలిస్ట్ బక్క రవీందర్
సెల్: 8501919707 (డైలీ రిపోర్ట్)

# తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా జ్యోతుల నెహ్రూ

## హర్షం వ్యక్తం చేసిన జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు



పిఠాపురం, నవంబర్ 01 (డైలీ రిపోర్ట్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా కాకినాడ జిల్లా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు జగ్గంపేటలో గల జ్యోతుల నెహ్రూ స్వగృహంలో జ్యోతుల నెహ్రూను కలిసి జ్యోతుల శ్రీనివాసు గజమాలతో సత్కరించారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మెట్టప్రాంత సీనియర్ నాయకుడు, అపర భగీరథులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత అయిన జ్యోతుల నెహ్రూని కలియుగదైవం అయినటువంటి వెంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... సనాతన హిందూధర్మం పట్ల అంకితభావం గల, సనాతన ధర్మం కాపాడే విషయంలో జ్యోతుల నెహ్రూ తనదైన శైలిలో కాపాడగలుగుతారని, అదేవిధంగా గతం జ్యోతుల నెహ్రూ అనేక యజ్ఞయాగాదులు చేస్తూ హిందుత్వం పట్ల విశ్వాసం కలిగి, అంకితభావంతో హిందూ దేవిదేవతల పట్ల చాలా గౌరవంగా ఉండే వ్యక్తి అని జ్యోతుల నెహ్రూకి శుభాకాంక్షలు తెలియజేస్తూన్నానన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూని తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యునిగా నియమించినందుకు ఎన్డీయే నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. జ్యోతుల శ్రీనివాసు వెంట దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ మాజీ చైర్మన్ కందా శ్రీనివాసు, దుర్గాడ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు కోమ్మూరి కృష్ణ, మొగిలి శ్రీను, జ్యోతుల సీతరాంబాబు, సఖినాల రాంబాబు, జ్యోతుల వాసు, మేడిబోయిన శ్రీను, జ్యోతుల శివ, కాపారపు వెంకటరమణ (పూసలు), కొలా శివ, జ్యోతుల వీరబాబు, సఖినాల లచ్చబాబు, జ్యోతుల శివశంఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది

## దీపం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ హరిప్రసాద్



**పిఠాపురం, నవంబర్ 01 (డైలీ రిపోర్ట్) :** దీపావళి రోజు ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపే విధంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఎస్విఎస్ఎన్.వర్మ జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) తెలిపారు. పిఠాపురం పట్టణం వెంకట సత్య ఏజెన్సీ హెచ్.పి గ్యాస్ నందు దీపావళి కానుకగా మహిళలు సేవలో దీపం 2 పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీపం 2.0 పథకంలో ఇబ్బందులు ఉంటే 1967కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని చేర్చి అమలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీయే కూటమి పక్షాల మద్దతుతోనే దీపావళి సందర్భంగా దీపం 2.0 పథకం కార్యరూపం దాల్చుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు, ఎమ్మార్వో, ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ చల్లా లక్ష్మి, జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు, సూరవరపు సురేష్, పిల్లా శివ, వార్డు కౌన్సిలర్లు, శ్రీ వెంకట సత్య ఏజన్సి సి.హెచ్.రవిప్రసాద్, శ్రీనివాస హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ పి.శ్రీనివాస్ బాబా, వి.జె.రత్నం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వి.విద్య ప్రియదర్శని, శ్రీ విశ్వనాథ సత్యసాయి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గొల్లప్రోలు సత్యనారాయణమూర్తి, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, అధిక సంఖ్యలో లబ్ధిదారులు, జనసేన నాయకులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూప్ అడ్మిన్లు దుష్ప్రచారాలపై బాధ్యతతో వ్యవహరించాలి

దుష్ప్రచారం, రెచ్చగొట్టేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.

గతంలో జరిగిన వీడియోలను ప్రస్తుతం జరిగినట్లు దుష్ప్రచారం చేసిన, కఠిన చర్యలు తప్పవు.

రెచ్చగొట్టేలా ఉన్న పాత వీడియోలను వాట్సప్ గ్రూపుల నందు ఫార్వర్డ్ చేసిన, పోస్ట్ చేసిన, గ్రూప్ అడ్మిన్ లు తొలగించక పోయిన అందరిపై చట్టపరమైన చర్యలు తప్పవు.

ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.



**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీ చౌక్ ప్రదేశం నందు గత రాత్రి గొడవ జరిగినట్టుగా కొన్ని వాట్సఅప్ గ్రూపుల నందు గతంలో జరిగిన వీడియోలను ప్రస్తుతం జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాల క్రిందట జరిగిన సంఘటన వీడియోలను ప్రస్తుతం వాట్సాప్ గ్రూపుల నందు సర్కులేట్ చేస్తున్న వారిపై,పోస్టులు చేసిన వారిపై, గ్రూపుల అడ్మిన్లు తొలగించకపోయిన జిల్లా పోలీస్ సోషల్ మీడియా యంత్రాంగం గమనిస్తూ చట్టపరమైన చర్యలను తీసుకుంటుందని తెలిపారు. వాట్సాప్ గ్రూపు అడ్మిన్లు అప్రమత్తతో వ్యవహరిస్తూ ఇలాంటి దుష్ప్రచారాలు ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా ఉండాలని ఒకవేళ గ్రూపు నందు వచ్చినట్లయితే వాటిని వెంటనే తీసివేయాలని తెలిపారు. కావాలని ఎవరైనా ప్రశాంత వాతావరణ చెడగొట్టాలని ప్రయత్నం చేసినచో, రెచ్చగొట్టేలా వ్యవహరించిన, ఇలాంటి వీడియోలని ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేటట్లు బందోబస్తు ప్రక్రియను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# శంకర్ పల్లి మండలంలోని చందిప్ప ఎలవర్తి గ్రామాలలో కుటుంబ సర్వే



**శంకర్ పల్లిబీ నవంబర్ 01(డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేలో భాగంగా నవంబర్ ఒకటవ తేదీ నుండి 16వ తేదీ వరకు శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైంది. శుక్రవారం మండలంలోని చందిప్ప, ఎలవర్తి గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వేను మండల అధికారులు ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి సర్వేను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఈవో రంగారావు, ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తహసిల్దార్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను జయప్రదం చేయండి

## సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పిలుపు

**పిఠాపురం, నవంబర్ 01 (డైలీ రిపోర్ట్) :** మతతత్వ రాజకీయాలు చేస్తున్న ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీయండి. గత ఎన్నికలలో ఎన్.డి.ఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల డిసెంబర్ 4న సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ పిఠాపురం నియోజకవర్గం సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల కేంద్రమైన కొత్తపల్లిలో పార్టీ జిల్లాకమిటీ సభ్యులు, మహిళా సంఘం (ఐప్వా) జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్.డి.ఏ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రాధాన్యత పేరుతో ఆర్.ఎస్.ఎస్ సభ్యుల్ని కీలకమైన ఉన్నత పదవుల్లో నింపడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. దేశంలో ఉన్నత చదువులు చదివిన యువతతో ప్రభుత్వరంగ సంస్థలలో వున్న ఖాళీలను భర్తీ చేసి, నిరుద్యోగాన్ని నిర్మూలించవలసిన ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ నిరుద్యోగాన్ని పెంచిపోసిస్తు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ లాంటి హామీలను, రోడ్లు, ఇతర మౌలిక అవసరాలను తీర్చకుండ ప్రజల దృష్టిని మళ్లించడానికి తిరుపతి లడ్డు, సనాతన ధర్మం అని మతతత్వ రాజకీయాలను సృష్టించిందని విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా వరదలతో తన నియోజకవర్గంలో వ్యవసాయం నీట మునిగి రైతాంగం తీవ్రంగా నష్టపోతే, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ ఒక్కరోజు చుట్టం చూపు పర్యటన చేసి, నష్టపోయిన వారికి విధమైన నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా వెళ్లిపోవడం నియోజకవర్గంపై ఆయనకు ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ రాజకీయాలకు నిరసనగా భారత రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 4న విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర వస్తువులతో పాటు నిర్మాణ రంగ మెటీరియల్ కూడ విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులు సొంత ఇంటిని నిర్మించుకునే స్థాయిలో లేరని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్తగా పెళ్ళైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పూర్తిగా పని కల్పించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ఏజెన్సీల గోడౌన్ల వద్దే డబ్బులు చెల్లించకుండానే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల పరిష్కారానికై, భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన ప్రజా హక్కులను కాపాడుకొనుటకై ప్రజా హక్కుల సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రజా హక్కుల సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గొడుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు పి.ఏసురత్నం, మండల నాయకులు లోవకుమారి, సోనీ, రాంబాబు, రాజు, బొందు రాజేష్, రాజేశ్వరి, ప్రమీల, లక్ష్మి, చిట్టియ్య, జగన్నాథం, కమలాకర్, వినోద్ మరియు కోనపాపపేట, మూలపేట, ఉప్పాడ, కొత్తపల్లి, ఎండపల్లి, పిఠాపురం, కందరాడ తదితర గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707